క్లుప్తంగా

ఎఫ్‌సీఐ ఆధ్వర్యంలో నేడు ఉచిత వైద్యశిబిరం

నల్లగొండ : భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) ఆధ్వర్యంలో ఈనెల 5న సాయిభాస్కర ఆస్పత్రి ఆధ్వర్యంలో నల్లగొండ గొల్లగూడలోని ఎఫ్‌సీఐ కమ్యూనిటీ హాల్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎఫ్‌సీఐ మేనేజర్ కేఎన్‌కె. ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్యశిబిరంలో మెడికల్ క్యాంపు, ఆర్థోపెడిక్ అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కీళ్ల, మోకాలి వైద్య నిపుణులతో మెడికల్ క్యాంపు, సంబంధిత అంశంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సంస్థ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

చిట్యాల : మండలంలోని వట్టిమర్తి, వనిపాకల గ్రామాల్లోని వర్కింగ్ రైస్ మిల్లులలో పీడీఎస్ రైస్ బియ్యాన్ని సోమవారం రాత్రి స్టేట్ ఎన్‌ఫోర్స్‌మెంటు టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నట్లు తెలుస్తుంది. కాగా ఈ రెండు రైస్ మిల్లులలో నిల్వ చేసిన సుమారుగా నాలుగు వందల పైగా బస్తాల ధాన్యాన్ని అధికారులు గుర్తించారు. గుర్తించిన ధాన్యంను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పేర్కొన్నారు.

గీతకార్మికుడికి గాయాలు

తిప్పర్తి : తాటి చెట్టుపై నుంచి పడి యువకుడికి తీవ్రగాయాలైన ఘటన మండలంలోని జొన్న గడ్డలగూడెం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఎం. శివకుమార్ తాటి చెట్టును ఎక్కగా ప్రమాదవశాత్తు జారిపడిపోయారు. దీంతో తీవ్రగాయాలు కావడంతో స్థానికులు 108 వాహనలంలో చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

ఎస్సీ వర్గీకరణ శాస్త్రీయబద్ధంగా చేపట్టాలి


డప్పుల ప్రదర్శనలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు


శాలిగౌరారం : ఎస్సీ వర్గీకరణను శాస్త్రీయ బద్ధంగా అమలు చేసి మాదిగలకు న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ అన్నారు. రాష్ట్రంలో మాదిగలకు జనాభా ప్రాతిపదికన రావాలసిన 11శాతం అమలు చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన మాదిగల డప్పుల ప్రదర్శన మంగళవారం మండలకేంద్రంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ అంబేద్కర్, నాయకులు ప్రసాద్, నాగరాజు, సైదులు, ప్రతాప్, రమేశ్, వెంకన్న, యల్లయ్య, యాదయ్య, మల్లేశ్, శివ, శంకర్, అజయ్, ప్రవీణ్, స్వామి, బన్ని తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రాష్ట్ర స్థాయి ర్యాంకులు


ప్రశంసా పత్రాలతో విద్యార్థులు

నకిరేకల్ : సీఎల్‌బీ చుక్కా లక్ష్మీబాయమ్మ స్టేట్ లెవల్ మాథ్స్, సైన్స్ ఒలింపియాడ్ పరీక్షల్లో నకిరేకల్ విజన్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ బి. అశోక్‌కుమార్, పోటీ పరీక్షల ఇన్‌చార్జ్ కె. రంజిత్‌రెడ్డి మంగళవారం తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన వారిలో 10 వతరగతిలో పాదూరి శ్రీనిధి (2 వర్యాంక్) 7 వతరగతిలో చందా చంద్రశ్రీ నందన్ (3 వర్యాంక్), 6 వతరగతిలో కంచరకుంట్ల సంప్రీతి (4 వర్యాంక్) ,8 వతరగతిలో బానోత్ మోహన్ (5వ ర్యాంక్), 4 వతరగతిలో టి.నక్షత్(6 వర్యాంక్), 9 వతరగతిలో ఏరుకోండ కృత్విక (7 వ ర్యాంక్)లు సాధించినట్లు తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకుల సాధించిన విద్యార్థులను ఓయూ ప్రొఫెసర్ జి.రాంరెడ్డి అవార్డులు, నగదు బహుమతులు, షీల్డ్‌లు, ప్రశంసపత్రాలతో సత్కరించారని తెలిపారు.

నూతన పంచాంగం ఆవిష్కరణ


నూతనం పంచాంగం ఆవిష్కరిస్తున్న అర్చకులు, నాయకులు

రామగిరి(నల్లగొండ) : శ్రీ విశ్వవసు నామ పంచాంగం నూతన సంవత్సర పంచాంగాన్ని తెలంగాణ అర్చక సమాఖ్య జేఏసీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాంగ ఆవిష్కరకర్త పెన్నా మోహనశర్మ, ఎండోమెంట్ కమిషనర్ భాస్కర్, జానకిరామ్‌రెడ్డి, సత్యనారాయణశర్మ, కొండోజు నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

తాగునీటికి తండ్లాట!

- పడమటి తాళ్ల గ్రామంలో బిందె నీటి కోసం రోజంతా శ్రమించాల్సిందే
- ఆగి ఆగి పోస్తున్న ఉన్న ఒక్క బోరు
- నీటి సమస్య పరిష్కరించాలని గ్రామస్తుల వేడుకోలు


బోరు దగ్గర నీటి రాక కోసం ఎదురు చూస్తున్న మహిళలు


ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్న అధికారులు

చండూరు : మండలంలోని పడమటి తాళ్ల గ్రామంలో తాగునీటి కోసం గ్రామస్తులు తల్లాడుతున్నారు. నిత్యవసరాలు అటు ఉంచితే... దప్పిక తీర్చుకునేందుకు బిందె నీటి కోసం రోజంతా శ్రమించాల్సి వస్తుంది. గ్రామంలో ఆనాటి నుండి కూడా భూగర్భ జలాలు అడుగంటి పోయాయి.. అనేక బోర్లు వేసిన చుక్కనీరు రాలేదు. ఊరి సంటర్‌లో ఉన్న ఆ ఒక్క బోరు రెండు మూడు నిమిషాలకు ఆగుతూ సన్నటి దారపోస్తుంది. ఆ దార నీరే ఆ ఊరిని బతికిస్తుంది. వేసవి కాలం ప్రారంభ దశలోనే తాగునీరు లేక ఆ ఊరు ఇబ్బంది పడుతుంది. అధికారులు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసినా సరిపోవడం లేదని గ్రామ మహిళలు ఆవేదన వెలిబుచ్చుతున్నారు. రోజంతా పని చేస్తేనే పూట గడిచే ఆ ఊరు ప్రజలకు. నీటి సమస్యతో పనులు మానేసి నీటి కోసం వెతుకులాట మొదలుపెట్టారు.

70 కుటుంబాలు ఒకే బోరు...

పడమటి తాళ్ల గ్రామంలో సుమారుగా 70కుటుంబాల వరకు జీవనం గడుపుతున్నాయి. రెండు స్కీం బోర్లు ఉన్నాయి..కాని ఇందులో ఒకే ఒక్క బోరు మాత్రమే చిన్నటిదార ఆగుతూ పోస్తుంది. అదనపు బోరు వేసేందుకు గ్రామ పంచాయతీలో నిధుల కొరత ఉంది. ఇక్కడ పూర్తిగా వ్యవసాయం, కూలిపైనే ఆధార పడే కుటుంబాలు ఉన్నాయి. నిత్యం ఏదో ఒక్క పనికి పోతేనే పొట్ట పోసుకునే కుటుంబాలకు నీటి సమస్యతో పనులు మానేస్తున్నారు. ఇంటికి బంధువులు కూడా రావడం లేదని.. ఇంటికీ వస్తే నీటి సమస్యను ముందే చెబుతున్నామని గ్రామస్తులు పేర్కొంటున్నారు. తమకు దప్పిక తీర్చేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని మహిళలు చేతులెత్తి వేడుకుంటున్నారు.

రోజంతా ఆరు బిందెల నీళ్లు తెచ్చా



పనులు మానేసి ఉదయం నుంచి సాయంత్రం వరకు బోరు నుండి ఆరు బిందెల నీళ్లు తీసుకురాగలిగాను. బోరు రెండు, మూడు నిమిషాలకు చిన్నటి దారపోసి బందవుతుంది. ఊరంతా అక్కడే నీరు తెచ్చుకోవాలి. ట్యాంకర్ ద్వారా వచ్చే నీరు సరిపోవడం లేదు. స్నానాలు చేస్తే నీళ్లు ఖర్చు అవుతుందనే టెన్షన్ ఉంది. వేసవి మొదట్లో ఇలా ఉంటే ముందు ఎలా ఉంటదనే భయం ఉంది. అధికారులు చర్యలు తీసుకోవాలి

– వెంకటమ్మ, పడమటి తాళ్ల

నీటి కోసం నిద్ర మానేస్తున్నాం



తాగు నీరు కోసం రాత్రి సమయం లో నిద్ర మానేస్తూ .. నీళ్లు తెచ్చుకుంటున్నాం. వాడుకునేందుకు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నాం. మాకుదనపు బోరు వేయించాలి. యాంకర్ ద్వారా సరఫరా చేసే నీరు కూడ సరిపోవడం లేదు. సమస్యకు పరిష్కారం చూపండి.

– హేమ లత , పడమటి తాళ్ల

నైపుణ్యాలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి


అవగాహన కల్పిస్తున్న స్కాడ్రన్ లీడర్ జయసింహ

కట్టంగూర్ : జ్ఞాపకశక్తి నైపుణ్యాలు విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తాయని మానసిక వ్యక్తిత్వ వికాస నిపుణులు, స్కాడ్రన్ లీడర్ జయసింహ అన్నారు. సోమవారం మండలంలోని అయిటి పాముల హైస్కూల్, కేజీబీవీ, పామనగుండ్ల హైస్కూల్, కట్టంగూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కట్టంగూర్ హైస్కూల్‌లో నిర్వహించిన దశనిర్దేశ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశలోనే విద్యార్థులు జ్ఞాపకశక్తిపై పట్టు సాధిస్తే జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని తెలిపారు. విద్యార్థులు కంఠస్థం పద్ధతుల నుంచి జ్ఞాపకశక్తిని పెంపొందించుకునే విధంగా తయారుకావాలన్నారు. జ్ఞాపకశక్తి సాధనతోనే వస్తుందని తెలిపారు. తాను ఇప్పటి వరకు 10లక్షల మంది విద్యార్థులకు జ్ఞాపకశక్తిపై శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వచ్చినప్పటికీ జ్ఞాపకశక్తే కీలకమన్నారు. ప్రతి ఒక్కరూ ప్రణాళికలతో ముందడగు వేయాలన్నారు. పరీక్షల్లో ఎలా విజయం సాధించాలి, జీవితంలో ఎలా ఉన్నత శిఖరాలకు ఎదగాలి, వక్తిత్వ వికాసం, జ్ఞాపకశక్తిని పెంపొందించుకోవటం, సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులకు ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ అంబటి అంజయ్య, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు శ్రీనివాసరెడ్డి, కక్కిరేణి బద్రినారాయణ ఉన్నారు.

మహిళా పోరాట దినోత్సవ కరపత్రాల ఆవిష్కరణ


కరపత్రం ఆవిష్కరిస్తున్న ప్రగతిశీల మహిళా సంఘం సభ్యులు

కట్టంగూర్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రామిక మహిళా పోరాట దినోత్సవ సభలు వాడవాడలా జరపాలని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పజ్జూరి ఉపేంద్ర పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని ఈదులూరులో ఉపాధి పనులను ఆయన పరిశీలించి కూలీలతో కలిసి మహిళా దినోత్సవం కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75ఏళ్లు దాటినా స్త్రీపురుషుల మధ్య సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం లేదన్నారు. రోజు రోజుకు మహిళలపై హింస, దాడులు, అణిచివేత పెరుగుతున్నాయని వీటిని అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందుతున్నాయని విమర్శించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా ప్రభుత్వాలు ప్రోత్సహించాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8న గ్రామ గ్రామాన సభలు నిర్వహించాలన్నారు. ఉపాధి కూలీలకు రోజువారీ కూలి రూ.600లకు పెంచాలని, అన్ని రకాల పని ముట్లు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు బూరుగు లక్ష్మమ్మ, నాయకులు షేక్ జయేదా, వరమ్మ, బూబమ్మ, సుశీల, స్వరూప, మంగమ్మ, రేణుక, సైదమ్మ, నాగమణి, ఉప్పలమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం ఆగదు


నిరసన తెలుపుతున్న వికలాంగులు

చండూరు : పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించే వరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై తమ పోరాటం ఆగదని వికలాంగుల హక్కుల పరిరక్షణ రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేశ్ అన్నారు. చండూరు మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన తీరును నిరసిస్తూ వికలాంగులు చెప్పుల దండలతో నిరసనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 30లక్షల మంది వికలాంగులు అనేక సమస్యలతో అల్లాడుతుంటే ఆ ఓట్లతో ముఖ్యమంత్రిగా గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి సమస్యలు విస్మరించడం ఎంత వరకు సబబన్నారు. పార్టీ అధికారంలోకి రాగానే వికలాంగుల పింఛన్లు 6000 పెంచుతామని, ఆర్టీసీలో వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం ఎక్కడా అని ప్రశ్నించారు. మండల అధ్యక్షులు ఆకారపు వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర మహిళా నాయకురాలు గుడిపల్లి సుమతి, జిల్లా అధ్యక్షులు చిన్నపాక మత్స్యగిరి , గుండెబోయిన అలివేలు, కారంగుల రేణుక, పల్లగొని రవి , శ్రీకాంత్, తలారి సహదేవుడు , ఒంటిపాక ముత్తయ్య, సిద్దు శివకుమార్, కష్టయ్య, శైలజ, కళావతి, నాగమణి ,నాగమ్మ, గోవర్ధన్ రెడ్డి, ఈదా పరమేష్ పాల్గొన్నారు.

శ్మశాన వాటికలో వసతులు కల్పించాలి

నల్లగొండ టౌన్ : కతాల్‌గూడ శ్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ప్రజా సమస్యలపై సీపీఎం నిర్వహిస్తున్న పోరుబాటలో భాగంగా 11వార్డు సమస్యలపై అధ్యయనం చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. పట్టణంలో 2013లో విలీనమైన మామిళ్లగూడెం గ్రామ పంచాయతీ నేటికి ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. శ్మశాన వాటికకు ప్రహరీ, నీటి సదుపాయం, స్నానపు గదులను వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హాశం, దండంపల్లి సత్తయ్య, ఎం.డి. సలీం, దండంపల్లి సరోజ, కుంబం కృష్ణారెడ్డి, బూతం అరుణ, పనస చంద్రయ్య, యాదయ్య, మారయ్య, రవి, విష్ణుమూర్తి, రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు కనగల్ పీహెచ్‌సీ ప్రారంభం


నూతన పీహెచ్‌సీ భవనం ఇదే..

కనగల్ : మండల కేంద్రంలో నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్)ను బుధవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఏళ్లుగా సరైన భవనం లేక ఇబ్బందులు పడ్డా రోగులకు, సిబ్బందికి నూతన భవనం ప్రారంభానికి నోచుకోకపోవడంతో సంతోషం వ్యక్తంచేస్తున్నారు. దీంతో పాటు నూతన ఫర్నీచర్, టెస్ట్ ల్యాబ్ రూమ్స్, రోగులకు బెడ్లు, కిట్స్ రూమ్స్, వ్యాక్సిన్ రూమ్స్, స్టాఫ్ రూమ్‌లు అందుబాటులోకి రానున్నాయి. ఈ సందర్భంగా పీహెచ్‌సీ డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ బుధవారం ఉదయం 10గంటలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు తెలిపారు. అనంతరం సెంటర్ ఫర్ లైఫ్ సైన్సెస్, మహీంద్రా యూనివర్సిటీల సహకారంతో చేస్తున్న గ్లకోమా పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించనున్నారు. అభివృద్ధి పనులకు హాజరుకానున్న మంత్రి పర్యటను పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్‌లు కోరారు.

టీఎన్జీఓ భవన్‌లో ఉచిత వైద్యశిబిరం


వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

నల్లగొండ టౌన్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక టీఎన్జీఓ భవన్‌లో మెడికల్ హెల్త్ విభాగం గైనకాలజీ సొసైటీ సహకారంతో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు నాగిల్ల మురళి, కార్యదర్శి జె. శేఖర్‌రెడ్డిలు ప్రారంభించి మాట్లాడారు. వైద్యశిబిరానికి సహకరించిన వైద్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ నెల 6,7 తేదీల్లో నిర్వహించనున్న క్రీడా పోటీల్లో మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, వైద్యులు వసంతకుమారి, రాజేశ్వరి, విశ్వజ్యోతి, సందీప్ గౌడ్, విఠల్, వెంకట్‌రెడ్డి, రవిప్రసాద్, పాపకంటి కమల, రమ్యసుధ, సునిత, సుమలత, విజయలక్ష్మి, స్వప్న, సుజాత, గీతాంజలి, జయసుధ, రాజు, వి జయకృష్ణ, లక్ష్మయ్య, దశరథ తదితరులు పాల్గొన్నారు.

ఎండిన పొలాలకు నష్టపరిహారం ఇవ్వాలి


రామగిరి (నల్లగొండ) : ఎండిన పొలాలను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

రామగిరి(నల్లగొండ): ప్రభుత్వం ఎండిపోయిన పొలాలను గుర్తించి రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని సీపీఎం మండల కమిటీ సభ్యులు పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నల్గొండ మండలంలోని అప్పాజీపేటలో సీపీఎం రాష్ట్రకమిటీ పిలుపు ప్రజా పోరులో భాగంగా ఎండిపోయిన పొలాలను, ఆగిన కాల్వ పనులను రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతులు ఓరుగంటి పాండు, పోషబోయిన బిక్షం , లింగయ్య, నగేష్, యాదయ్య, వెంకన్న, యాదయ్య, ఆంజనేయులు, సైదులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డును తొలగించాలి

నల్లగొండ టౌన్ : చందనపల్లి చుట్టూ ఉన్న గ్రామాలంలోని చెత్త డంపింగ్ యార్డను వెంటనే తొలగించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పాలడగు నాగార్జున డిమాండ్ చేశారు. సోమవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి డంపింగ్ యార్డును పరిశీలించి మాట్లాడారు. యార్డు నుంచి వచ్చే దుర్వాసనతో గ్రామస్తులు అనారోగ్యం పాలవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కొండ అనురాధ, గోపాల్, కొండ వెంకన్న, యాదయ్య, లింగస్వామి, రాములు, శ్రీనివాస్, పాల్గొన్నారు.

సదస్సును జయప్రదం చేయాలి

పట్టణ పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వర్తింపజేయాలని ఈనెల 6న దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహించనున్న పేదల సదస్సుకు హాజరై జయప్రదం చేయాలని సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు అద్దంకి నర్సింహ పిలుపునిచ్చారు. మంగళవారం శేషమ్మగూడెం ఎస్టీ కాలనిలో సదస్సు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రయ్య, జానయ్య, పేరం రాములు, రుద్రాక్షి పాల్గొన్నారు.

హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలని వినతి

మిర్యాలగూడ అర్బన్ : మిర్యాలగూడ పట్టణంలోని సబ్‌కలెక్టర్ కార్యాలం ఎదురుగా ఉన్న ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం యూనిఫాం, షూ, బెల్ట్ ఉచితంగా ఇచ్చినా.. వాటికి విద్యార్థుల వద్ద నుంచి రూ.50 చొప్పున వసూలు చేసిన హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు విద్యార్థులతో కలిసి మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ అధ్యక్షుడు ముడావత్ జగన్‌నాయక్ మాట్లాడారు. కార్యక్రమంలో ప్రసన్న, మౌనిక, రాధిక, వరలక్ష్మి, రాణి తదితరులు పాల్గొన్నారు.


సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు

చిట్యాల : ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఎం నిరంతర పోరాటాలను కొనసాగిస్తుందని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ పేర్కొన్నారు. చిట్యాలలో మంగళవారం నిర్వహించిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో సీపీఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై సర్వే చేసి ఆ సమస్యలను పరిష్కారించే విధంగా కార్యాచరణను రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు శంకరయ్య, నాయకులు అచ్చాలు, లింగస్వామి, నర్సింహ, సుధాకర్‌రెడ్డి, రాములు, నర్సింహ, యాదయ్య, పంది నరేష్, రాములు, గణేష్, నకిరేకంటి రాములు, వెంకటేశ్వర్లు, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్ల ముందస్తు అరెస్ట్

తిప్పర్తి : అంగన్‌వాడీ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం చలో హైదరాబాద్‌కు వెళ్తున్న అంగన్‌వాడీ టీచర్లను ముందుస్తుగా తెల్లవారుజామను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈకార్యక్రమంలో మమత, విమల, జయమ్మ, రజిత, క్రుపవాణిఉనానరు.

నాంపల్లి : అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి అన్నారు. ముందస్తుగా అక్రమంగా అరెస్ట్ చేయడం ఎంటాని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు ఎదుళ్ల థెరిస్సా, కాసం వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.


తిప్పర్తి : పోలీస్ స్టేషన్‌లో అంగన్‌వాడీ టీచర్లు

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి


నాంపల్లి : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నంబర్లు వేస్తున్న అధ్యాపకులు

నకిరేకల్ : ఇంటర్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభ కానున్నాయి. నకిరేకల్‌లో మొత్తం మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. కేంద్రాల్లో ఏర్పాట్లు చేశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల కళాశాల, రాయపురంలోని సెయింట్ ఆన్స్ కళాశాలలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఆయా కేంద్రాల్లో ఇంటర్ ప్రథమలో 736మంది, ద్వితీయలో 681 మంది విద్యార్థులకు పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు.

నాంపల్లి : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేటి నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. కేంద్రంలో ప్రథమ సంవత్సరం 474, ద్వితీయ సంవత్సరం 378మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ రజనీకాంత్ మంగళవారం తెలిపారు.

నార్కట్‌పల్లి : మండలంలో రెండు ఇంటర్ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎస్సీ బాలికల గురుకుల కళాశాలలో విద్యార్థుల తమ పరీక్షను రాయనున్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో 250మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ ఇస్మాయిల్ అలీ, శమంతకమణిలు మంగళవారం విలేకరులు తెలిపారు. పరీక్ష కేంద్రానికి గంట ముందే విద్యార్థులు చేరుకోవాలని కోరారు.

మర్రిగూడ : ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు 5నిమిషాలు ఆలస్యమైనా అనుమతి ఉందని సీఎస్ ఎస్.శివస్వరూపరాణి అన్నారు. మంగళవారం ఆదర్శ పాఠశాలలో నేటినుంచి నిర్వహించే పరీక్షల నిర్వహణ ఇన్విజిలేటర్లకు ఆమె పలు సలహాలు, సూచనలు చేశారు. ఆదర్శ పాఠశాలలో 270మంది విద్యార్థులు, కేజీబీవీ పాఠశాలలో 121 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు.

విద్యార్థులే.. ఉపాధ్యాయులైన వేళ


మర్రిగూడ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో విద్యార్థులు


చిట్యాల: గుండ్రాంపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో..

చిట్యాల : మండలంలోని గుండ్రాంపల్లిలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవంను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయయులుగా వ్యవహరించి తమ తోటి విద్యార్థులకు పలు పాఠ్యాంశాలను బోధించారు. మరికొందరు విద్యార్థులు పలు శాఖల అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించి పాఠశాలలను పర్యవేక్షణ చేసి పరిశీలించారు. ఆనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆరెల్ల వెంకట్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మసరం శ్రీనివాస్, పి.వెంకట్‌రావు, అఫ్జల్ షరీఫ్, వి.పద్మ, జి.రామ్‌రెడ్డి, ఎస్.వెంకటరమణ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మంత్రులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా, ఉపాధ్యాయులుగా చక్కని పాత్ర పోషించారు. ఈ సందర్భంగా ఎంఈవో బిట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్‌లో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కళా శ్రీనివాస్, ఉపాధ్యాయులు రేణుక, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీపాల్‌రెడ్డి విజయంపై సంబురాలు


నకిరేకల్ : సంబరాల్లో పాల్గొన్న పీఆర్‌టీయూ నేతలు

మర్రిగూడ : నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఎస్‌పీఆర్‌టీయూ అభ్యర్థి పింగిలి శ్రీపాల్‌రెడ్డి విజయం సాధించడంపై మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదుట పీఆర్‌టీయూ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు మిఠాయిలు పంచుకొని, టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు పాల్వాయి వెంకట్‌రెడ్డి, బాలరాజు, శ్రీనివాస్, బాలాజీనాయక్ ఉన్నారు.

నకిరేకల్ : టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పింగిలి శ్రీపాల్‌రెడ్డి విజయం సాధించడంపై నకిరేకల్ పట్టణంలోని పీఆర్‌టీయూ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్, శాలిగౌరారం, కేతపల్లి మండలాల పీఆర్‌టీయూ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఆనందర్‌బాబు, సుధాకర్, శ్రీనివాస్‌లు, ప్రభాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సంఘ నాయకులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పీఆర్‌టీయూ అభ్యర్థి పింగళి శ్రీపాల్‌రెడ్డి విజయం సాధించడంపై ఆ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు మంగళవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సంబరాలు జరుపుకొని స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కట్టంగూర్ హైస్కూల్‌లో పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు, ఎంఈఓ అంబటి అంజయ్యకు ఆ సంఘం నాయకులు స్వీట్లు తినిపించి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు చిన్ని శ్రీనివాస్, జిల్లా బాధ్యులు చింతల వెంకట్‌రెడ్డి, పంతంగి విఠల్, మండల అధ్యక్ష కార్యదర్శులు నిమ్మనగోటి వెంకటరమణ, సట్టు గోపి, మండల అసోసియేట్ అధ్యక్షుడు చింతకాయల పుల్లయ్య ఉన్నారు.

ప్రజాభివృద్ధికి కృషిచేసేది కమ్యూనిస్టులే..

మిర్యాలగూడ అర్బన్ : దేశంలో హిందుత్వ శక్తులను ఎదిరించి ప్రజాభివృద్ధి కోసం పనిచేసేది కమ్యూనిస్టులేనని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ అన్నారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రం ప్రభుత్వం రంగ సంస్థలను పెట్టుబడిదారులకు కట్టబెడుతూ నిరుద్యోగ సమస్యను పెంచుతోందన్నారు. ప్రతి సంస్థలో ఆర్‌ఎస్‌ఎస్ అనుచరులను చొప్పించి రాజ్యాంగాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. దేశ ఆర్థిక, సామాజిక, రాజకీయ వ్యవస్థలు సరైన దారిలో ఉండాలంటే కార్మికులు, కర్షకులు, సమస్త ప్రజానీకం ఏకమై పోరాటాలు చేయాల్సిన అవసరం కుందన్నారు. సమావేశంలో వెంకటేశ్వర్లు, రవినాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, సైదులు, నగేష్ పాల్గొన్నారు.